# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 107 | పేజీలు : 08 | శుక్రవారం | 24-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




# ప్రాణం... పోతే తిరిగిరాదు

2

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
- ఆర్టీసీ సమ్మెపై కార్మిక సంఘాలతో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం
- కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఒత్తిడి చేయాలని కేబినెట్ నిర్ణయం
- తొందరపాటు నిర్ణయాలు వద్దు
- ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్‌గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటనపై మంత్రివర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణం పోతే తిరిగి రాదని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. ఆత్మహత్యా ప్రయత్నం చేసిన కార్మికుడిని ఆస్పత్రికి వెళ్లి పరామర్శించాలని, వైద్యానికి ప్రభుత్వమే పూర్తి సాయం అందిస్తుందన్న భరోసా ఇచ్చి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఆలస్యం చేయకుండా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

## టార్గెట్లు కాదు..
# భద్రతే ముఖ్యం

బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు



2

- సైబర్ మోసాల కట్టడిపై బ్యాంకులతో హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నతస్థాయి సమావేశం
- 'జీరో మూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకులకు ఆదేశం
- అకౌంట్ల సంఖ్య కన్నా పౌర భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- మోసాలకు సహకరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిక
- విదేశాల కేంద్రంగా సైబర్ మోసాలు.. బ్యాంకు అధికారుల పాత్రపై సీపీ ఆందోళన

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, 'జీరో మ్యూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్

## తెలంగాణ భవిష్యత్ కాపాడటమే కేసీఆర్ లక్ష్యం

2

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



2

## సమయం వచ్చింది

మల్లికార్జున ఖర్గేపై రామచందర్ రావు సెటైర్లు

- రాజకీయ విరామం తీసుకోవాల్సిన సమయం వచ్చింది
- ఖర్గే రాహుల్ గాంధీ కనుసన్నల్లో నడుస్తున్నాడన్న రాంచందర్ రావు
- వయసు రీత్యా రిటైర్మెంట్ తీసుకోవడం బెటర్ అని ఎద్దేవా
- కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య

# ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వాలేదు

- హైకోర్టు తీర్పుతో తమకు ఊరట లభించిందని సంబరాలు చేసుకుంటున్నారు
- కాళేశ్వరం విషయంలో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదన్న చామల
- కేసీఆర్ తన సొంత బ్రాండ్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శ
- దోపిడీకి పాల్పడిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరిక



2

## ఝూల్ మురీ ఘాటు
# టీఎంసీకి తగిలింది

మే 4న స్వీట్లు పంచుతాం: మోదీ



2

- బంగాల్ లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ధీమా
- టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్ ను ప్రోత్సహిస్తోందని ఆరోపణలు

హైదరాబాద్ పల్స్,డెస్క్

బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝూల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్ ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బంగాల్

# ఆర్టీసీ సమ్మె...

నర్సంపేటలో నిప్పంటించుకున్న బస్సు డ్రైవర్

- రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె
- నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శంకర్ గౌడ్
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం లేదంటూ నిప్పంటించుకున్న డ్రైవర్



2

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం..

- హుగ్లీ జిల్లా బాలాగర్ లో అమిత్ షా బహిరంగసభ
- బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం రాగానే అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తామన్న అమిత్ షా
- మే 5వ తేదీతో మమతా బెనర్జీ పాలన ముగుస్తుందని ధీమా

2



## మరో రంగారెడ్డి జిల్లాగా
# తీర్చిదిద్దుతాం


- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతాం : సీఎం చంద్రబాబు
- రాంబిల్లిలో రూ.5,400 కోట్లతో రెన్యూ సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యమని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైందని విమర్శ
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఈ జిల్లా పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుతుందని ముఖ్యమంత్రి



## ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు

## టార్గెట్లు కాదు..
# భద్రతే ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుంచి దోచుకున్న డబ్బును మళ్లించేందుకు వాడే 'మ్యూల్ అకౌంట్ల'ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఇటీవల హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ఆక్టోపస్'లో భాగంగా మ్యూల్ అకౌంట్లు తెరిచేందుకు కొందరు బ్యాంకు అధికారులు సైబర్ నేరగాళ్లకు సహకరించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ బ్యాంకు అధికారులతో నేరుగా మాట్లాడారు. అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఁ సిట్) ఎం. శ్రీనివాసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... "బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా, పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు" అని సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించి తమ సంస్థలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి జాతీయ హెల్ప్‌లైన్ (1930), సైబర్‌క్రైమ్ పోర్టల్ గురించి తెలియజేయాలని ఆదేశించారు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలని అన్నారు. 'మ్యూల్ హంటర్' వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి మోసాలను గుర్తించాలని సూచించారు. కంబోడియా, వియత్నాం, యూఏఈ వంటి దేశాల నుంచి సైబర్ ముఠాలు పనిచేస్తున్నాయని, అవి భారతీయ మధ్యవర్తుల ద్వారా బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మ్యూల్ అకౌంట్లను తెరిచి, నిధులను తరలిస్తున్నాయని సజ్జనార్ వివరించారు. ఈ నెట్‌వర్క్‌లను ఛేదించడంలో బ్యాంకుల సహకారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

# సమయం వచ్చింది

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వేళ రాజకీయ విమర్శలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో, కేంద్ర ఎన్నికల సంఘం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామంపై తెలంగాణ బీజేపీ నేత రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. ఖర్గే గా తన సొంత నిర్ణయాలతో కాకుండా, పూర్తిగా రాహుల్ గాంధీ కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆయన ఆరోపించారు. వయసు రీత్యా ఆయన రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవడం ఉత్తమమని, ఆయన చేసే ప్రతి తప్పుడు ప్రకటనకు రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజలే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, నేడు పశ్చిమ బెంగాల్ లోక్‌సభ తొలి దశతో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. బెంగాల్ ఓటర్లు ఎటువంటి భయం లేకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాంచందర్ రావు కోరారు. ఎన్నికల సంఘం అక్కడ పటిష్ఠమైన భద్రత కల్పించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మే 4న వెలువడబోయే ఫలితాలు ఈ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీకి సానుకూలమైన భారీ మార్పును తీసుకువస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది

మొదటి పేజీ తరువాయి

ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి మర్చిపోలేనిదని.. ఆ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని ఆనాడు కేసీఆర్ కేబినెట్ నిర్ణయం తీసుకుందని.. కానీ ప్రభుత్వం మారిందని తెలిపారు. ఆర్టీసీకి ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని చెప్పుకొచ్చారు. రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు వెనకుండి సమ్మె చేయిస్తున్నారని ఓ మంత్రి అంటున్నారని.. అసలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీరిస్తే సమ్మె ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. సమ్మె చేసే ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందరం కలిసి సెక్రటేరియట్ ముట్టడికి వెళ్దామని.. ప్రభుత్వం మెడలు వంచి హామీలను సాధిద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నారని.. ఆర్టీసీ బస్సు నడిపిన డ్రైవర్లకు ఎలక్ట్రికల్ బస్సు నడపడం రాదా అని నిలదీశారు. 'మీరు ధైర్యంగా పోరాటం చేయండి. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. మీ వెనుక మా పార్టీ మొత్తం ఉంది' అంటూ ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సమావేశం అయిన వెంటనే ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. హామీల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలన్నారు. తూతూ మంత్రంగా ఒప్పుకోవద్దని జేఏసీ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. 29 డిమాండ్లు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారని.. మరి ఆ 29 డిమాండ్లు ఏంటో మీడియా సాక్షిగా విడుదల చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ సమ్మె...

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఒక కార్మికుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై తన శరీరానికి నిప్పంటించుకున్నాడు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ, బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్‌లోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రచారంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంగాల్?లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు.

ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యం

బంగాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక జ.ూా.ూా.కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. "మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు తృణమూల్ కాంగ్రెస్ కి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడానికి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జూూా కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ. మోదీ ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా ఓటు వేసినందుకు బంగాల్ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇప్పటివరకు నమోదైన ఓట్ల గణాంకాలు మార్పు కోసం లభించిన అఖండమైన తీర్పునకు సూచిక అని పేర్కొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినప్పుడల్లా బీజేపీ నిర్ణయాత్మక విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా ప్రశంసించారు. "ఈరోజు బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. తమిళనాడులో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లందరికీ నా శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని నేను కోరుతున్నాను. గత 50 ఏళ్లలో హింసను తక్కువ స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదేనని నేను చెప్పాలనుకుంటున్నాను. లేకపోతే, ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీసేవారు, అది ఆత్మహత్య అని చెప్పుకునేవారు. ఒకరకమైన గూండాల పాలన ఉండేది. మరోసారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను." అని ప్రధాని మోదీ అన్నారు.

# అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం..

మొదటి పేజీ తరువాయి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుగ్లీ జిల్లా బాలాగర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ బహిరంగసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భద్రత, ఆర్థిక వ్యవస్థపై అక్రమ వలసల ప్రభావాన్ని ఎండగట్టారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రాగానే ఒక్కరిని కూడా అక్రమంగా సరిహద్దు దాటి రానివ్వబోమని, ఇప్పటికే ఉన్న వారిని గుర్తించి పంపించివేస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువతకు దక్కాల్సిన రేషన్, ఉద్యోగాలను ఈ అక్రమ వలసదారులు లాగేసుకుంటున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఆరోపించారు. మీరు వేసే ఓటు కేవలం ఒక ఎమ్మెల్యే కోసమే కాదని, అక్రమ చొరబాటుదారుల నుంచి బెంగాల్ విముక్తి కోసం కూడా అని పేర్కొన్నారు. మే 5వ తేదీతో 'దీదీ' పాలన ముగుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ భవిష్యత్ కాపాడటమే కేసీఆర్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సిరిసిల్ల : కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన జగిత్యాల సభ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావ త్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికించాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు. ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మరో రంగారెడ్డి జిల్లాగా
# తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో వెనుకబడిన రంగారెడ్డి జిల్లా ఎలాగైతే సంపన్న ప్రాంతంగా మారిందో, విశాఖకు సమీపంలో ఉన్న అనకాపల్లిని కూడా మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ సోలార్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 6.5 గిగావాట్ల ఇన్‌గాట్-వేఫర్ తయారీ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధిపై తన ప్రభుత్వ దార్శనికతను ఆవిష్కరించారు.

**పెట్టుబడులతో పునర్నిర్మాణం**

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు రెన్యూ ఎనర్జీ సంస్థ భారీ పెట్టుబడితో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, రాంబిల్లిలో సోలార్ ఫలకాల తయారీ పరిశ్రమ రావడం ద్వారా రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.

**గ్రీన్ ఎనర్జీయే లక్ష్యం**

రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ రంగంలో రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఒప్పందాలు (ఎంఓయూలు) సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థే రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోందన్నారు. అభివృద్ధికి విద్యుత్ వినియోగం ఒక సూచిక అని, అందుకే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ఆర్టీసీ కూడా 1,050 గ్రీన్ బస్సులను ప్రవేశపెడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని చంద్రబాబు ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏలు) రద్దు చేయడం, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపి 'ట్రూ అప్' ఛార్జీల రూపంలో వసూలు చేశారని విమర్శించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తమ ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణల ఫలాలను ప్రజలకు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పుతో తమకు ఊరట లభించిందని సంబరాలు చేసుకుంటున్న కేటీఆర్, హరీశ్ రావులపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కోర్టు ఎక్కడా ఎవరికీ 'క్లీన్ చిట్' ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ తన సొంత బ్రాండ్ కోసమే కాళేశ్వరం కట్టారని, తెలంగాణ సొమ్మును నాశనం చేశారని మండిపడ్డారు. కేవలం రెండేళ్లకే ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పుపట్టలేదని, కేవలం నోటీసులు ఇవ్వకుండా విచారణకు పిలవడంపై మాత్రమే అభ్యంతరపెట్టిందని ఆయన వివరించారు. దీనికే సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గతంలో '24 గంటల్లో సినిమా చూపిస్తాం' అన్న బీజేపీ నేతలు ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. వీరిద్దరి మధ్య ఉన్న రహస్య ఒప్పందం వల్లే సీబీఐ విచారణ ముందుకు సాగడం లేదని ఆరోపిస్తూ, వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి మేడిగడ్డ కుంగిపోతే కాళేశ్వరం కూలిపోయినట్టేనని, నాణ్యత పాటించకుండా కట్టడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి పాల్పడిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని విమర్శించారు.

# ప్రాణం పోతే తిరిగిరాదు

మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరపాలని మంత్రులకు సూచించారు. కాగా.. ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా ఆ మేరకు వారికి భరోసా కల్పించడంలో విఫలం అయ్యారంటూ అధికారులపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కార్మికులతో చర్చల సందర్భంగా, సమ్మె సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడటంలోనూ సరిగా వ్యవహరించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. కేబినెట్ భేటీ అనంతరం నిర్ణయాలను మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడించారు. ముఖ్యంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు, పీఏసీఎస్‌లు తదితర అంశాలపై చర్చించినట్లు మంత్రులు వెల్లడించారు. కాళేశ్వరం అంశానికి సంబంధించి ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. మంత్రుల సబ్‌కమిటీ వేసుకుని చర్చించుకుని ఎలా ముందుకెళ్లాలనేది నిర్ణయిస్తామని అన్నారు. కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం వ్యవహారంపై సీబీఐ(కేంద్ర దర్యాప్తు సంస్థ) లేఖ రాసి 9 నెలలు గడిచినప్పటికీ ఎందుకు ముందుకెళ్లట్లేదో మీరే అర్థం చేసుకోవచ్చన్నారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే సీబీఐ డైరెక్టర్‌ను కలవబోతున్నట్లు వివరించారు. వారిద్దరూ నిర్దోషులని ఎక్కడా చెప్పలేదు

కాళేశ్వరం అవకతవకలపై వేసిన కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధమని కేసీఆర్, హరీశ్‌రావులు పిటిషన్ వేశారని, అయితే, కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధం కాదని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావుల ప్రధాన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చిందని వివరించారు. కమిషన్‌ను చట్టవిరుద్ధం కాదని నివేదిక కొనసాగుతుందని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పిందన్నారు. సాంకేతిక అంశాల కారణంగానే కేసీఆర్, హరీశ్‌రావులపై చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించిందన్నారు. వారిద్దరూ నిర్దోషులని, కాళేశ్వరం అవకతవకలకు బాధ్యులు కారని హైకోర్టు ఎక్కడా చెప్పలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. అభిషేక్ సింఘ్వీని కలిసి తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

కేబినెట్ నిర్ణయాలు :

పదవీ కాలం పూర్తయిన పీఏసీఎస్‌లను నామినేట్ పద్ధతిన నియమించాలని నిర్ణయం

గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధికి క్యాబినెట్ ఆమోద ముద్ర

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలని కేబినేట్ నిర్ణయం

హాజీపూర్ రెవెన్యూ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 85.10 ఎకరాలను మత్స్య శాఖకు కేటాయిస్తూ నిర్ణయం

# బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, నారాయణఖేడ్ :** మానూర్ మండల పరిధిలోని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఏడు వారాల జాతర మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అమ్మవారి కృపాకటాక్షాలు: నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 23 నుండి జూన్ 4వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగే ఈ ఏడు వారాల జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండే కాకుండా, పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, వారందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జాతర కాలంలో భక్తులకు తాగునీరు, నీడ, పారిశుధ్యం వంటి కనీస వసతుల్లో లోటు రాకుండా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోరంచ నల్ల పోచమ్మ జాతర మన ప్రాంత సంస్కృతికి, భక్తికి నిదర్శనమని, ఈ జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మల్లప్ప ఆలయ కమిటీ చైర్మన్, కురుమ బీరప్ప సర్పంచ్, కరీం ఉప సర్పంచ్, దిలీప్ రెడ్డి,మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ భూమి దినోత్సవం వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ సూరారం కాలనీలో నిర్వహించి భూమిని రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉన్నది. మనకు నీరు కావాలన్నా నీడ కావాలన్నా నివసించాలన్న భూమి ఉండాలి కావున భూమిని పరిరక్షించుకోవాలి. భూమిని మాతృభూమిగా ప్రేమిస్తూ భూమాతను సంరక్షించుకున్నప్పుడే లోకమంతా పచ్చగా ఉంటుందని భూమిపైన ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు వేయకూడదు. ఇలాంటి చెత్తతో నింపకూడదు. భూమిని సారవంతంగా ఉంచినప్పుడే పంటలు కూడా బాగా పండుతాయి అని వివరించారు. పర్యావరణవేత్త తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక, పర్యావరణవేత్త కోలా రవీందర్ మాట్లాడుతూ, తులు రసాయనిక ద్రవాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం పశువుల పేడతో పంటలు పండించాలని భూమాతను కాపాడుకోవాల ని ప్రతి విద్యార్థి మీ ఇంట్లో ప్లాస్టికవర్ వాడకుండా మార్కెట్ కి వెళ్ళినప్పుడు టిఫిన్ డబ్బాలు చేతి సంచులు తీసుకునివెళ్లే విధంగా మీ తల్లిదండ్రులను మార్చాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పుడు ఉన్న పర్యావరణలో మన భూమి పై నివసించే మండుటు ఎండలో విహరించే పక్షులకు ఇంటి ఆవర్ణలో కొంచం నీరు కొన్ని పక్షులు బుజించేందుకు కొన్ని గింజలు పెట్టండి వాటికీ కొంచం చేసినవాళ్ళం అవుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లికార్జున, పుణ్యవతి, రవికుమార్, జావిద్, లక్ష్మణ్, హనుమంతరావు, వెంకట్రావు మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం భూమాతను రక్షించాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి...

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 23 : హైదరాబాద్ పల్స్ న్యూస్** ఆర్టీసీ కార్మికుల రెండో రోజు సమ్మెలో భాగంగా జీడిమెట్ల డిపో ఎదురుగా జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల ఆందోళనకు సిపిఐ మరియు ఏఐటీయుసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పెండింగ్లో ఉన్న రెండు పీఆర్సీలను ఇస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని తదితర 32 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ వాటి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని, గత సంవత్సర కాలంగా ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి విన్నవిస్తుంటే పట్టించుకోకపోవడం వల్లే నేడు ఆర్టీసీ కార్మికులు అనివార్యంగా సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని దీన్ని విచ్చిన్నం చేయడానికి ప్రభుత్వము అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ కార్మికులు కష్టనష్టాలను ఓర్చుకొని సమ్మెను విజయవంతం చేస్తున్నారని ఈ సమ్మె ఒక చారిత్రాత్మకంగా మిగిలిపోయేలా కావాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దాన్ని కార్మికులపై నెట్టడం అన్యాయమని దాని బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది కాబట్టి వెంటనే చర్చలకు పిలిచి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఏఐటియుసి ఇతర అనుబంధ సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారి ఉద్యమాలలో కూడా రానున్న రోజుల్లో స్వయంగా పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు,మండల సహాయ కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ సమ్మె కార్మికులకు కొత్త కాదని ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినప్పటికీ సమ్మె లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని, సమ్మెను విజయవంతం చేసుకునే బాధ్యత కార్మిక లోకానికి ఉందని వారికి పూర్తిగా సిపిఐ మరియు ఏఐటీయూసీ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, జేఏసీ నాయకులు రాజు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డానియల్ నాయకులు గోవర్ధన్, గీత, ఖయ్యూం, రాజేష్, నారాయణ, వందలాది మంది ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖకు మిల్లర్లకు మధ్య నష్టపోతున్న రైతులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం గిట్టుబాటు ధర విషయంలో రైస్ మిల్లర్స్, వ్యవసాయ శాఖ అధికారుల మధ్య భేదాభిప్రాయాలతో రైతులు నష్టపోతున్నారని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు విమర్శించారు. గురువారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో నేరుగా కలిసిన అనంతరం మాట్లాడారు. రాజపేట మండలంలో వరి ధాన్యానికి ఏఈఓ లు "ఏ" గ్రేడ్ అని సర్టిఫికెట్ ఇచ్చిన కాంటావేసి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లు కు తరలించి దిగుమతి చేసిన తర్వాత రైస్ మిల్లర్స్ "బి" గ్రేడ్ గా గుర్తించాలని కొర్రీలు పెడుతున్నట్లు తెలిపారు. అట్టి ధాన్యాన్ని "బి" గ్రేడ్ కిందనే డబ్బులు ఇస్తామని రైస్ మిల్లర్లు వారు రైతులతో తేల్చి చెబుతున్నట్టు చెప్పారు. అంతే కాకుండా ప్రతి సెంటరు తిరుగుతూ "బి" గ్రేడ్ గానే సర్టిఫైడ్ చేయాలని సెంటర్ ఇన్చార్జిలను ఇబ్బంది పెడుతున్నట్లు గుర్రం నరసింహులు చెప్పారు. ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యంకు గిట్టుబాటు ధర రాకుండా అన్నదాతను ఇబ్బంది పెడితే రైతులతో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ పరిపాలనలో రైతులకు స్వర్ణయుగంలా ఉండేది అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులను ఇబ్బందులు పెడితే సహించే ప్రసక్తే లేదని గుర్రం నరసింహులు హెచ్చరించారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్థానిక అధికారులందరూ రైస్ మిల్ యజమానులపై తగు కఠిన సూచనలు జారీ చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు అధికారులను రైస్ మిల్ దళారులను డిమాండ్ చేశారు. ఈ విషయంపై రైస్ మిల్లర్లు వివరణ ఇస్తూ పొట్టి గింజలతో ధాన్యం ఉండడంతో "బి" గ్రేడ్ ధాన్యంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు.



# బాసాని మంజులకు డాక్టరేట్ పట్టా ప్రధానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన చౌటుప్పల్ ఎస్సై కృష్ణ మాల్ సతీమణి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ఫిలాసఫీ విభాగం విద్యార్థిని బాసాని మంజులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గురువారం పీ.హెచ్.డి డిగ్రీ పట్టా ప్రధాన చేశారు. విశ్వవిద్యాలయం ఫిలాసఫీ విభాగం అధ్యాపకులు డాక్టర్ వంశీధర్ పర్యవేక్షణలో "నేటి విద్యా వ్యవస్థ, విద్యార్థులలో విలువలు పెంపొందించడంలో దాని పాత్ర" అనే అంశంపై పరిశోధనకు గాను పీ.హెచ్.డి చేసి, డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన మంజులను రఘునాధపురం గ్రామస్తులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, బంధుమిత్రులు అభినందించారు.

# సిద్ధి రాములు మృతి పార్టీకి తీరని లోటు...మాజీ ప్రభుత్వ విప్ సునిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రఘునాధపురం మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం సిద్ధిరాములు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట పార్టీ నేతలు ఉన్నారు.

# చిట్టిమల్ల స్వాతి నర్సింగరావు గృహప్రవేశంలో పాల్గొన్న రమేష్ గుప్తా



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిమల్ల స్వాతి- నర్సింగరావు గృహప్రవేశంలో పాల్గొన్న ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రమేష్ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అని చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రుణపడి ఉంటానని అన్నారు. ఆలేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమట్ల మఠం సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం

## ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష దశమి నాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సంఘం తరపున స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య సమాజంలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారము గురువారం తుర్కపల్లి మండలం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసాలమర్రి, చిన్న లక్ష్మాపూర్, వెంకటాపూర్, దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసి నాయకులు దేవరుప్పల ఐలయ్య, తహసీల్దార్ రవికుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్, సర్పంచ్ లు అనురాధ బాబు, లావణ్య జహంగీర్, సంతోష భాస్కర్ రెడ్డి, మాధవి కర్ణాకర్, జెరిపోతుల కర్ణాకర్, రజిత తిరుపతి రెడ్డి, ఏపీఎం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, జీ.పీ కార్యదర్శులు, ఏఈఓ లు, వీఓఏ లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో బీజేపీ శ్రమదానం స్మశాన వాటిక శుభ్రతకు ముందుకొచ్చిన నాయకులు



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి:**
డోర్నకల్ పట్టణంలోని స్మశాన వాటిక దుస్థితిని దృష్టిలో ఉంచుకుని బీజేపీ నాయకులు గురువారం శ్రమదానం నిర్వహించారు. ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. స్మశాన వాటికలో మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన నాయకులు స్వయంగా రంగంలోకి దిగి శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం కోసం బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ చేపట్టిన ఈ కార్యక్రమానికి డోర్నకల్ పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. స్థానికులు నాయకులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లఖన్ వ్యాస్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రెహ్మాన్, మండల జీఎస్ హనుమంతు, నాగరాజు, సురేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో సేవా స్ఫూర్తి... పాఠశాలకు 15 సీలింగ్ ఫ్యాన్ల విరాళం



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ పట్టణానికి చెందిన తవ్వ రెడ్డమ్మ, వెంకట్ రెడ్డి దంపతులు తమ చిన్న కుమారుడు మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థంగా స్థానిక మైనారిటీ కృష్ణవేణి స్కూల్‌కు గురువారం 15 సీలింగ్ ఫ్యాన్లు అందజేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫ్యాన్లను పాఠశాలకు అందజేశారు. ఎప్పటికప్పుడు సామాజిక కార్యక్రమాల్లో ముందుండే తవ్వ రెడ్డమ్మ, మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఫ్యాన్ల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో చదువుకునే అవకాశం కలిగిందని స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సహాయంపై వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, డోర్నకల్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి నాని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు ఎక్స్‌ప్రెస్‌లో 25 కేజీల గంజాయి.. వికారాబాద్ జిల్లాలో ముగ్గురు అరెస్ట్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, వికారాబాద్ :**
మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీసులు ఎంత నిఘా ఉంచినా రహస్యంగా అమ్మకాలు, సరఫరా జరుగుతూనే ఉంది. స్టూడెంట్స్ నుంచి మహిళల వరకు ఈ రొంపిలో దిగుతూ కెరీర్ ను నాశనం చేసుకుంటున్నారు. 2026 ఏప్రిల్ 23 న పల్నాడు ఎక్స్ ప్రెస్ లో గంజాయి దొరకటం కలకలం రేపింది. 25.5 కేజీల గంజాయిని సీజ్ చేశారు పోలీసులు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్. ఒడిశా నుంచి గుంటూరుకు గంజాయి తెచ్చినట్లు చెప్పారు. అక్కడి నుంచి వికారాబాద్ కు తరలిస్తుండగా పల్నాడు ఎక్స్ ప్రెస్ లో పోలీసులు పట్టుకున్నారు. కర్రి రమణమ్మ,అర్లి లవమ్మ, అర్లి గోవిందులను పోలీసులు అదుపులోకి తీసుకునారు. గంజాయి సరఫరా చేస్తున్నందుకు నిందితులు ఒక్కొక్కరు 10 వేల రూపాయల ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద నిందులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీని వెనుక ఉన్న కీలక సప్లైయర్లను పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

### బెంగాల్ ఎన్నికల్లో రణరంగం..

## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, సెంట్రల్ డెస్క్:**
పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ గురువారం ఉత్కంఠగా కొనసాగుతోంది. మధ్యాహ్నం 1 గంట వరకు దాదాపు 50 శాతం పోలింగ్ నమోదు కావడంతో రికార్డు స్థాయి పోలింగ్ అవుతుందని ఎన్నికల అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ మరోపక్క ఎన్నికల పోలింగ్ హింసాత్మకం గా మారింది. దక్షిణ దినాజ్‌పూర్ జిల్లాలోని కుమార్‌గంజ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సుబేందు సర్కార్ పై అధికార తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి దిగారు. పోలింగ్ బూత్ నంబర్ 24 వద్ద ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపుతున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లిన సుబేందుపై టీఎంసీ శ్రేణులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. దుండగులు ఆయన ముఖంపై పిడిగుద్దులు కురిపించడంతో పాటు వాహనాన్ని ధ్వంసం చేయడంతో, సుబేందు సర్కార్ తన గన్‌మెన్‌తో కలిసి ప్రాణభయంతో సమీపంలోని పొలాల్లోకి పరుగులు తీశారు.ి ఈ ఘటనపై సుబేందు సర్కార్ తీవ్రంగా స్పందిస్తూ..ి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓటమి భయంతోనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పోలింగ్ కేంద్రం లోపల కేంద్ర బలగాలు ఉన్నప్పటికీ, బయట అరాచకం సాగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆయన ఆరోపించారు. దీనిపై ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, బీజేపీ అభ్యర్థే ఉద్దేశపూర్వకంగా గొడవకు దిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని టీఎంసీ నేతలు ప్రత్యారోపణలు చేశారు. ఈ ఘటనతో కుమార్‌గంజ్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## చిలుకోడు గ్రామ స్మశాన వాటికలో శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన

### చిలుకోడు గ్రామ అభివృద్ధి మా కుటుంబం కట్టుబడి ఉంటుంది కొలిపాక నాగేష్



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి:**
డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామానికి చెందిన కొలిపాక నాగేష్, ఆయన కుమారుడు కొలిపాక కిషోర్ సహకారంతో స్మశాన వాటికలో శివుని విగ్రహ ప్రతిష్టాపనకు గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలిపాక నాగేష్ మాట్లాడుతూ, తన కుమారుడు కొలిపాక కిషోర్ ప్రస్తుతం అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడని తెలిపారు. గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో స్మశాన వాటికలో శివాలయం నిర్మాణానికి ముందుకొచ్చినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధికి తన కుటుంబం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్మశాన వాటికను కేవలం అంత్యక్రియల స్థలంగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా అభివృద్ధి చేయడం సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్మశాన వాటికలో శివాలయం నిర్మాణం పూర్తయిన తరువాత భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కలుగుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

### శేట్టిహడ్పునూర్‌లో

## పెద్దదేవుల్ల పూజా కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలం శేట్టిహడ్పునూర్ గ్రామంలో ఇసుర్ గుండి మండాడి వంశస్థుల పెద్దదేవుల్ల (జలిదేవత) పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సంప్రదాయ పద్ధతుల్లో పూజల్లో పాల్గొన్నారు. పెద్దదేవుల్ల పూజలు తెలంగాణ, మహారాష్ట్రకు చెందిన మండాడి వంశస్థుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని సుగుణ తెలిపారు. తాతముత్తాతల నుండి వస్తున్న వారసత్వాన్ని నేటికీ నిష్ఠగా కొనసాగించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. చైత్ర మాసంలో ఆదివాసి దేవతల పూజలు నిర్వహించడం, జంగుబాయి సేవను కొనసాగించడం ఆదివాసి సమాజానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, సిర్పూర్ మండల సర్పంచులు, తెలంగాణ - మహారాష్ట్రకు చెందిన మండాడి వంశస్థులు, ఆదివాసి పెద్దలు పాల్గొన్నారు.



## మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా భూపాలపట్నంలో మేడే సందర్భంగా సిఐటియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో కుర్చీ ఆట, చెంచా ఆట, సూది దారం పోటీలు జరిగాయి. గ్రామ కమిటీ కన్వీనర్ దుర్గయ్య, కో-కన్వీనర్ ప్రమీల నేతృత్వంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు తిరుపతి, బ్రహ్మయ్య, ఆత్రం లక్ష్మి, నానయ్య తదితరులు పాల్గొన్నారు

## తిర్యానీ నూతన ఎస్సైకి మంగి గ్రామస్తుల సన్మానం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీ మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుబ్బారావుకు మంగి గ్రామస్తులు గురువారం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. సర్పంచ్ రాయిసిడం వినోద్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, సమస్యలు తలెత్తినప్పుడు నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, అతి వేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోట్నాక రాంషా, మాడవి శ్రీనివాస్, రాంబాబు, వెంకటేష్, మోతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ పిహెచ్‌సిలో డయాలసిస్ సెంటర్ : నాయకులకు కృతజ్ఞతలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ మంజూరైంది. దీంతో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులకు స్థానికంగానే చికిత్స అందే అవకాశం కలిగింది. సెంటర్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కలకు బెజ్జూర్ మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశం

### జర్నలిస్టుల సమస్యలపై చర్చ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశం జరిగింది. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కల్పించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కె.హరిత సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కలెక్టర్ హరిత, డీపీఆర్వో సంపత్‌కుమార్‌లకు టి యు డబ్ల్యూ జె(హెచ్) జిల్లా కన్వీనర్ రవి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కురుమ సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. సంఘ భవనం నిర్మాణం ద్వారా కురుమ సమాజానికి ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంఘ భవనాలు సమాజ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడానికి సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రతి వర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో క్షయ వ్యాధి గస్థులకు మిత్ర పథకం ధ్వారా పోషకాహర కిట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ కిట్లలల్లో బియ్యం, పప్పులు, వేరుశనగలు, వంట నూనె చిరుధాన్యాలు, ఉంటాయి ఇవి రోగులకు రోగనిరోధక శక్తి పెంచి 6నెలల చికిత్స సమయంలో త్వరగా కొలుకోవడానికి సహాయపడుతాయని ఇవి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# 08 రాజాపేట..... ఉప్పల రమేష్

**శ్రీ వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం సంతోషకరం......**

**అధికారికంగా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు......**

**రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్.....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వైశాఖ శుక్లపక్షం దశమి రోజును రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం ఆనందదాయకమని రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత లకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గొప్ప నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ వాసవి మాత ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశించారు.

# కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

## డోర్నకల్‌లో డీఎస్ రెడ్యా నాయక్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి:**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ శాసనసభ సభ్యుడు డీఎస్ రెడ్యానాయక్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సత్యమేవ జయతే" అనే భావాన్ని ఉటంకిస్తూ, నిజం ఎప్పటికైనా బయటపడుతుందనే విషయాన్ని హైకోర్టు కాలేశ్వరం తీర్పు మరోసారి స్పష్టం చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను తెలంగాణ హైకోర్టు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా మారిందని అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రూపొందించిన ఆ నివేదికకు ఎలాంటి విలువ లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనదని, ముఖ్యంగా రైతులకు ఇది వరంగా నిలిచిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విడుదలైన నీరు ద్వారా తెలంగాణ లో బీడు భూములు లేకుండా సస్యశ్యామలమైందని రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారని గుర్తు చేశారు. అలాంటి ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేపట్టిందని ఆరోపించారు. అయితే హైకోర్టు తీర్పుతో ఆ ప్రచారం అంతా అబద్ధమని బయటపడిందన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని, ఈ తీర్పు అదే విషయాన్ని మరోసారి రుజువు చేసిందని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రెస్ మీట్లు నిర్వహిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ఆరోపణల అసలు నిజాలు ప్రజలకు తెలియజేస్తున్నామని వెల్లడించారు.




ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాజీ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సొసైటీ మాజీ చైర్మన్ బిక్ష రెడ్డి, పాండు నాయక్, వార్డు కౌన్సిలర్ బోరగల శరత్, రాము, కిరణ్, రమేష్, కొత్త వీరన్న, యశోదర్, మంగీలాల్, రహీం పాషా, మంద వీరయ్య, రాజేష్, మధు, కొత్త కుమార్, చంటి, గౌస్, హుస్సేన్, కృష్ణ, రాంబాబు, పచ్చిపాల మల్లేశం, అజిత్ మియా, మారబోయిన రాంబద్రం, కోటి, నబి తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, నారాయణ ఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం ప్రాజెక్టు అని ఎగతాళి చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పైన లేనిపోని ఆరోపణలు చేసి రెండున్నర సంవత్సరాలు పబ్బం గడిపారని వారికి నిన్న వచ్చిన కోర్ట్ తీర్పు చెంపపెట్టు అని తెలియజేశారు. ఈరోజు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా కాలేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల కుంభకోణం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చెప్పుతో కొడతారని తెలిపారు. ఇకనైనా తేరుకొని ఈ ప్రభుత్వం కుంగిన రెండు పిల్లర్ లను రిపేరు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగించి రైతులకు నీటిని అందించి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ సర్పంచులు వెంకటేశం, గణపతి, మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విటల్,మాజీ సర్పంచ్లు రాజు నాయక్,



రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.

# ఆర్.టీ.సి ఉద్యోగులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, నారాయణఖేడ్ :**
ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ టీ సి ఉద్యోగులకు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఇస్తామని ఎన్నో హామీలు ఇచ్చి ఎన్నికల్లో వారి ఓట్లను వాడుకొని ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ముఖ్యమంత్రులుగా ఎన్నికై ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారు చర్చలకు వస్తామన్న వారిని పిలవకపోగా వారు సమ్మెకు పిలుపునిస్తే వారు సమ్మె చేయకుండా పోలీసులు పెట్టి వారిపై దాటి చార్జీలు వారిపై కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి హామీలు నెరవేర్చు వరకు వారి వెంటే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నర్సింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచులు రాజు నాయక్ రవీందర్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



# పెట్రోల్, డీజిల్ ధరలను పెంచబోం.. కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, సెంట్రల్ డెస్క్:** దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టత ఇచ్చింది. ఈ వార్తలను పూర్తిగా ఖండిస్తూ, సామాన్యులపై ఇంధన భారాన్ని మోపే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేసింది. ఇంధన ధరల పెంపుపై వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఆలోచన గానీ, ప్రతిపాదన గానీ ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర లేదు. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు' అని అధికారికంగా వెల్లడించింది.

**ఏకైక దేశం భారత్..**

అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, గత నాలుగేళ్లుగా దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా నియంత్రించిన ఏకైక దేశం భారత్ అని మంత్రిత్వ శాఖ గర్వంగా ప్రకటించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇతర భౌగోళిక ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, భారత ప్రభుత్వం పౌరులపై భారం పడకుండా పన్నుల తగ్గింపు, ఇతర చర్యల ద్వారా ధరలను స్థిరంగా ఉంచగలిగిందని ట్వీట్ చేసింది.

**"సామాన్యులకు భారీ ఊరట..**

ప్రస్తుతం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, ఇంధన ధరల పెంపు వార్తలు వాహనదారుల్లో ఆందోళన కలిగించాయి. అయితే, కేంద్రం ఇచ్చిన ఈ క్లారిటీతో




సామాన్యులకు, రవాణా రంగానికి పెద్ద ఊరట లభించినట్లయింది. భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ ఒడిదుడుకుల నుంచి పౌరులను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పెట్రోలియం శాఖ హామీ ఇచ్చింది.

# నకిలీ విత్తనాలు, అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాల రవాణా, విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కె.హరిత హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**విత్తన నాణ్యత నిఘా**

వానాకాలం నేపథ్యంలో విత్తన దుకాణాలు, గోదాముల తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా వ్యాపారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని, అవసరమైతే లైసెన్సులు రద్దు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేయాలని, నిఘా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల గుర్తింపుపై రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

**అక్రమ ఇసుక రవాణా నియంత్రణ**

ఇసుక త్రవ్వకం, రవాణా పూర్తిగా ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడినవారి వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.



ఎక్కడైనా అక్రమ తరలింపు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ ప్రెస్ మీట్ - కాళేశ్వరం తీర్పుపై స్పందన

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23:** పటాన్‌చెరు నియోజకవర్గం టౌన్ ఇన్స్పెక్షన్ బంగ్లాలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తెలంగాణ హైకోర్టు తాజా తీర్పును ఆయన స్వాగతించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధిస్తూ, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించడం ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్షసాధింపులకు గట్టి చెంపపెట్టుగా నిలిచిందని అన్నారు. ఆ నివేదిక నిజానిజాలను ప్రతిబింబించకుండా రాజకీయ ఉద్దేశాలతో రూపొందించబడిందని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన ఆరోపణలు న్యాయస్థానం ముందు బట్టబయలయ్యాయని, రైతులకు నీరు అందించాల్సిన ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలని, రైతు బంధు, రైతు భీమా పథకాలను సమర్థంగా కొనసాగించాలని ఆయన సూచించారు. అలాగే ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని, ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలు పక్కనపెట్టి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలాను బాల్‌రెడ్డి , రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ , కౌన్సిలర్లు నవీన్ కుమార్, సురేష్, సతీష్, రవీందర్,



మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ బూన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాశ్ చారి, జగన్నాథ్ రెడ్డి, గణేష్, మాజీ సర్పంచ్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆశలకు అండగా కొత్త నాయకత్వం

### మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా కుంభం వెంకన్న (ప్రశాంత్) నియామకం

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా కుంభం వెంకన్న (ప్రశాంత్)ను గురువారం అధికారికంగా నియమించినట్లు ఫోరం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు నందగిరి రజనీ కాంత్ వెల్లడించారు. ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నందగిరి రజనీ కాంత్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న ఉద్యమకారుల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని, వారి హక్కుల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని ఉద్యమకారుల సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడం, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం, సంఘటిత శక్తిగా ముందుకు నడిపించడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని ఆయన కోరారు. ఈ నియామకంపై ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మేకల రామారావు స్పందిస్తూ, వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ఉద్యమకారుల సమస్యలు మరింతగా వెలుగులోకి వచ్చి పరిష్కార దిశగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఉద్యమకారుల నమ్మకాన్ని నిలబెడతా” - కుంభం వెంకన్న (ప్రశాంత్)**
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న మాట్లాడుతూ, ఉద్యమకారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన మొదటి కర్తవ్యమని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఉద్యమకారులను ఐక్యంగా తీర్చిదిద్దుతూ, వారి హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. తనపై ఉంచిన విశ్వాసానికి ఫోరం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మె దృష్ట్యా సంగారెడ్డి బస్ డిపో వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదు, ముందస్తు సమాచారం సేకరించాలి**
**అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సంగారెడ్డి బస్ డిపో ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అక్కడి బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపోలో ఉన్న ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. బస్సులు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమ్మె శాంతియుతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే డిపో పరిసరాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. ప్రజలు, కార్మికులు పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ బస్సులు నడపడానికి అర్హత కలిగిన డ్రైవర్లు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి విధుల్లో చేరినా, వారికి ఎటువంటి



బెదిరింపులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విజిటింగ్ లో ఆర్ టి సి డిపో మేనేజర్ ఉపేందర్, డిఎస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రాము నాయుడు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణరెడ్డి, కొండాపూర్ సిఐ కుమన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆర్టీసి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలి

**ఆర్టీసి కార్మికుల డిమాండ్స్ పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం.**
**ఆర్టీసి కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, నారాయణఖేడ్ :** ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా, ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించకుండా వ్యవహరిస్తూన్న తీరు సరైనది కాదని, ప్రభుత్వం తన వైఖరి మారాలని తక్షణమే పరిష్కరించి సమ్మె ను విరమింప చేయాలని, ఆ ఆలోచన చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆర్ టీ సి కార్మికుల సమ్మె సందర్భంగా నారాయణఖేడ్ డిపోలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆర్టీసీలో వేతన సవరణ చేయకపోవడం వల్ల ఆర్థికంగా అతలాకుతలం అవుతున్నారని, ఉద్యోగ భద్రత ఊసే లేకుండా పోయిందని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ప్రధానమైన మహాలక్ష్మి స్కీమును ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆర్టీసీ కార్మికుల భుజాల మీద వేసుకొని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ఆర్టీసీ కార్మికుల వల్లనే ప్రభుత్వం ఏర్పడిందన్న ముఖ్యమంత్రి ఎందుకు వారిని రోడ్లమీద వేసి ఇబ్బందికి



గురి చేస్తున్నారని ప్రశ్నించారు. విపరీతంగా ఎలక్ట్రికల్ బస్సులు వచ్చి కార్మికుల ఉద్యోగ భద్రతకే ముప్పు వాటిలిందని అన్నారూ. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాల వల్ల కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని ప్రభుత్వం నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు కార్మిక సంఘాల అనుమతిని ఎందుకు ఇవ్వడం లేదు తెలపాలని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణకై జరుగుతున్నటువంటి ఈ సమ్మెలో ప్రజా రవాణా ప్రజల కోసం ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి ప్రజా అవసరాలు తీరే విధంగా చొరవజేపాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల కార్మికులకు తీవ్రమైన పని భారం పడుతుందని, లక్షల ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ కార్మికుల పరిస్థితి పెనం మీద నుండి కోయిల పడ్డట్టు అయిందని వాపోయారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె నివారణకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు, లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని, ఆందోళనలు ఉదృతం చేయమని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్ అరుణ్ కమ్యూనిస్టు నాయకులు చిరంజీవి ఆర్టీసీ చైర్మన్ నెహ్రూ నాయక్ కాన్సిరాం మోహన్ బీరప్ప రాజు గోపాల్ స్వామి డియర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న

# ఐస్‌క్రీమ్ వాహనాలు...

## ఇద్దరికి తీవ్ర గాయాలు





**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి**
సీరోల్ మండలం కొర్లకుంట తండాలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఐస్‌క్రీమ్ విక్రయానికి ఉపయోగించే రెండు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు చిలుకోయలపాడు గ్రామానికి చెందిన పొన్నం వెంకటేశ్వర్లు, 65సం,మన్నెగూడెం గ్రామానికి చెందిన దరంశోత్ సంత్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. ఢీకొన్న ప్రభావంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే కుప్పకూలారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని వేగంగా స్పందించారు. ఈఎటీం భిక్షపతి, పైలట్ సూర్యం గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# సత్య తండాలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి:**
డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని సత్య తండాలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేయడంతో కార్యక్రమాని చేశారు. డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి హనుమా మాట్లాడుతూ, పేదల స్వప్నాలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, అధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేసి ప్రతి అర్హుడికి గృహం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ సర్పంచ్ బానోత్ శ్యాంబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాది రామారావు, వార్డు సభ్యులు జోల నాగేశ్వరరావు, రాయబారపు వీరభద్రం, వక్కంతుల రవి, తాళ్లూరి రమణ, బొడ్డోజు రవి, పగిడి పాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనకు సహకరించాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జనగణన-2027 కార్యక్రమం ప్రారంభమవుతోంది. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చు. అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐడీ చూపించవచ్చు. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు జనాభా లెక్కల ఆధారంగా అమలవుతాయి కాబట్టి, ప్రజలు అధికారులకు వాస్తవ సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపిచ్చారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# అమెరికా నేవీకి ట్రంప్ సంచలన ఆదేశాలు : కనిపించిన నౌకను కాల్చేయండి.!

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం మరింతగా పెరిగింది. తాజాగా హార్మూజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేసిన నేపథ్యంలో ఈ జలసంధి వద్ద అమెరికన్ నేవీ తమ కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఆదేశించారు. హార్మూజ్ ను దిగ్బంధిస్తున్న ఇరాన్ బోట్లను కాల్చివేయాలని ఈ మేరకు ట్రంప్ కీలక ఆర్డర్స్ ఇచ్చారు. ఈ క్రమంలో హార్మూజ్ జలసంధి వద్ద మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పశ్చిమాసియాలో ఇరాన్- అమెరికా మధ్య మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. హార్మూజ్ జలసంధి విషయంలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హార్మూజ్ జలసంధిలో మైన్లు పెడుతున్న ఇరాన్ కు చెందిన చిన్న బోట్లను కాల్చేయాలని అమెరికా నేవీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చిన్న బోట్ల ఏరివేతను మూడింతలు వేగవంతం చేయాలని అమెరికా నేవీకి ఆదేశాలిచ్చినట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. అమెరికాకు చెందిన సముద్ర మైన్ స్వీపర్స్ ఆ పనిని వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. ఓ వైపు ఇరాన్- అమెరికా మధ్య రెండో రౌండ్ చర్చలు జరగాల్సిన నేపథ్యంలో ట్రంప్ కామెంట్స్ ఆందోళనను పెంచుతున్నాయి.“ హార్మూజ్ లో ఇబ్బందులు సృష్టిస్తున్న ఇరాన్ కు చెందిన చిన్న బోట్లను కనిపించిన వాటిని కనిపించినట్లే కాల్చి నీటిలో ముంచేయమని నేను అమెరికా నేవీకి ఆదేశాలు ఇచ్చాను. ఇప్పటికే దాదాపు 159 చిన్న బోట్లను సముద్రం అడుగులోకి పంపించాం. ఇకపై ఈ ప్రక్రియను మూడింతలు వేగవంతం చేయాలని ఆదేశించాను. వీటిని కాల్చేయడంలో ఎలాంటి అనుమానాలు ఉండొద్దు. ఈ చిన్న బోట్లే హార్మూజ్ జలసంధిలో మైన్లు పెడుతున్నాయి. అమెరికాకు చెందిన సముద్ర మైన్ స్వీపర్లు హార్మూజ్ ను శుభ్రం చేస్తున్నాయి” అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇక అంతర్జాతీయ చమురు రవాణాకు ఆటంకం కలగకుండా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది.ఇక ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే ముడి చమురు, గ్యాస్ లో దాదాపు 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి గుండానే వెళ్తుంది. హార్మూజ్ జలసంధి మూసివేతతో ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డాయి. మరోవైపు ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్- అమెరికా మధ్య రెండో రౌండ్ చర్చలు ప్రారంభం అవుతాయో.. లేదో.. తెలియని పరిస్థితి నెలకొంది.





# లాక్ డౌన్ లోకి దేశ రాజధాని..
# ఖాళీగా రోడ్లు, షాపులన్నీ క్లోజ్, సొంతూళ్లకు ప్రజలు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23 :**
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయి. ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య యుద్ధం ఆ దేశాలనే కాదు ప్రపంచ దేశాలను సైతం ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇక అసలే అంతంత మాత్రంగా ఉన్న పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఈ యుద్ధంతో పూర్తిగా దెబ్బతింది. అయితే పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా ఇటీవల ఇరాన్- అమెరికా బృందాల మధ్య తొలి దశ చర్చలు జరిగిన విషయం తెలిసిందే. కానీ అవి ఫలించలేదు. దాదాపు 21 గంటలు జరిగిన చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయి. అయితే ఇరాన్- అమెరికా మధ్య ఇస్లామాబాద్ లో రెండో దశ చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టం అవుతోంది.అయితే ఇరాన్- అమెరికా శాంతి చర్చల కారణంగా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో లాక్ డౌన్ విధించారు. దాదాపు 10 రోజులుగా అక్కడ లాక్ డౌన్ కొనసాగుతోంది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాజధానిలో రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. దుకాణాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ అన్నీ క్లోజ్ అయ్యాయి. కొవిడ్ -19 లాక్ డౌన్ తరహా పరిస్థితి ఇస్లామాబాద్ లో కనిపిస్తోంది. లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. వేలమంది వర్కర్లను అద్దె ఇళ్ల నుంచి ఓనర్లు తొలగిస్తున్నారు. దీంతో వాళ్లంతా తిరిగి తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు.ఇరాన్- అమెరికా బృందాల మధ్య జరిగే చర్చలను ఇస్లామాబాద్ టాక్స్ అని పిలుస్తున్నారు. తొలి దశ చర్చలు ఇప్పటికే ఫెయిల్ కాగా.. మరో రౌండ్ చర్చలు జరుగుతాయని అంతా భావిస్తున్నారు. దాంతో 10 రోజులుగా లాక్ డౌన్ పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది ఇస్లామాబాద్. ప్రజా రవాణా పూర్తిగా బంద్ అయింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వ్యాపారాలు పూర్తిగా మూసివేయడం వల్ల కూలీ పని చేసుకునేవారికి పని లేకుండా పోయింది. రోడ్లన్నీ ఇప్పుడు పోలీసులు, ఆర్మీ బలగాలతో నిండిపోయాయి.ఇక పాకిస్థాన్ లో ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వస్తువు ధర పెరిగిపోయింది. మరోవైపు పాకిస్థాన్ ప్రభుత్వం.. ఇస్లామాబాద్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వస్తున్నారు.. ఇరాన్ అధ్యక్షుడు వస్తున్నారు.. అని చెబుతోంది. దాంతో ఆ దేశాధినేతలు వచ్చి చర్చలు జరిపి ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టాలని పాకిస్థాన్ స్థానికులు కూడా కోరుకుంటున్నారు. ఇదిలాఉంటే ఇరాన్- అమెరికా మధ్య రెండో రౌండ్ చర్చలు జరుగుతాయా..? లేదా..? అన్న స్పష్టత నెలకొంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే అంశంపై బుధవారం మాట్లాడుతూ మరో 72 గంటల్లో మీరు గుడ్ న్యూస్ వినబోతున్నారని స్పష్టం చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.




# వరుసకు చెల్లి అయిన మైనర్ బాలిక మృతి కేసు

### నిందితుడు అరెస్ట్, ప్రేమ పేరుతో మోసం, బెదిరింపులతో విషాదం

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి:**
కురవి మండలంలో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేసినట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. ఈ నెల 14వ తేదీన బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 18వ తేదీన ఆమె మృతి చెందింది. మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బానోత్ కిరణ్ అనే వ్యక్తి కారణమని బాలిక పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో, నిందితుడు బాలికకు బంధువే అయినప్పటికీ మారుపేరుతో సామాజిక మాధ్యమం ద్వారా పరిచయం పెంచుకుని, తాను విద్యార్థినని నమ్మించి ప్రేమ పేరుతో మోసం చేసినట్లు తేలింది. ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్న విషయం దాచిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అసలు సంబంధం తెలిసిన తర్వాత బాలిక దూరంగా ఉండేందుకు ప్రయత్నించగా, నిందితుడు కాల్ రికార్డులు బయటపెడతానని, పరువు తీస్తానని బెదిరించినట్లు తెలిసింది. ఈ ఒత్తిడిని తట్టుకోలేక బాలిక ఆత్మహత్య యత్నానికి పాల్పడి అనంతరం మృతి చెందినట్లు తెలిపారు. నిందితుడు గతంలో తాను న్యాయవాది అని చెప్పి ఒక కేసులో బెయిల్ ఇప్పిస్తానని చెప్పి లక్షల రూపాయలు తీసుకున్నట్లు, అలాగే ఇతర కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.





# ఆర్టీసీ సమ్మెకు బలైన ప్రాణం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, మహబూబాబాద్ ప్రతినిధి :**
ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలోని విషాద ఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. నర్సంపేటలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ శంకర్ గౌడ్ కిరోసిన్ పోసుకుని ఆత్మాహుతికి పాల్పడిన ఘటన కార్మిక వర్గాల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహానికి దారితీసింది. ఈ దుర్ఘటనపై డోర్నకల్ మండల గౌడ యువజన సంఘం తీవ్రంగా స్పందిస్తూ ప్రభుత్వ వైఖరిపై మండిపడింది. మండల గౌడ యువజన అధ్యక్షుడు కాడెం ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, తమ హక్కుల కోసం, జీవనోపాధి కోసం పోరాడుతున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం అసహనానికి గురిచేస్తోందన్నారు. కార్మికులతో చర్చలు జరపాల్సిన బాధ్యతను పక్కన పెట్టి సమస్యలను లాగడమే కాకుండా, వారిని నిరాశలోకి నెట్టిందని తీవ్రంగా విమర్శించారు.“శంకర్ గౌడ్ మృతి ఒక వ్యక్తిగత విషాదం కాదు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి ఘోర సాక్ష్యం” అని ప్రశాంత్ గౌడ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. కార్మికుల బాధలను పట్టించుకోకపోవడం వల్లే ఒక కుటుంబం దిక్కుతోచని పరిస్థితికి చేరుకుందని, ఈ ఘటన ప్రతి కార్మికుని గుండెల్లో మంట రేపిందన్నారు. మృతుడి కుటుంబానికి తక్షణమే రూ.2 కోట్లు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలు ప్రారంభించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని గట్టిగా కోరారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న బంద్‌కు డోర్నకల్ మండల గౌడ యువజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. “బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు” అని హెచ్చరిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఆగ్రహ స్వరాలు మరింత ఉద్ధృతమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.


**డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మాహుతితో రాష్ట్రం కుదిపివేసింది**

**ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైపోయిన కార్మికుడు - గౌడ యువజన సంఘం కాడెం ప్రశాంత్ ఆగ్రహ జ్వాలలు**

**రూ.2 కోట్లు ఎక్స్‌గ్రేషియా, కుటుంబానికి ఉద్యోగం - వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ముదురుతుందని హెచ్చరిక**



# భగీరథ మహర్షికి నివాళులు..రైతు నమోదుపై సమీక్ష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్‌లో గురువారం జిల్లా కలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం జరిగింది. కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డీఓ లోకేశ్వర్ రావు తదితర అధికారులు చిత్రపటానికి పుష్పమాల వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. పట్టుదల, తపస్సుతో మహాకార్యం సాధించిన భగీరథ మహర్షి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు.

**రైతు నమోదుపై సమీక్ష**
అనంతరం రైతు నమోదు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, రైతు భీమా పథకాల ఫలాలు అర్హులైన రైతులందరికీ అందేలా పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను నిర్దేశించారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల వారసులకు ఉద్యోగాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ సిబ్బంది వారసులకు కారుణ్య నియామకాల కింద గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నియామక పత్రాలు అందజేశారు. ఎస్పీ నితికా పంత్ స్వయంగా ఐదుగురు అభ్యర్థులకు పత్రాలు అందించారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోలీస్ కుటుంబాలను ఆదుకోవడమే కారుణ్య నియామకాల లక్ష్యమని ఎస్పీ తెలిపారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నూతన నియామకులను ఆదేశించారు.

**నియామక పత్రాలు అందుకున్న వారు:**
జాదవ్ రాజ్‌కుమార్ (తండ్రి: ఉక్క నాయక్), కే.వినోద్ కుమార్ (తండ్రి: జలపతిరావు), రాథోడ్ మమత (తండ్రి: శంకర్), ముదాసిర్ అహ్మద్ (తండ్రి: మక్సుద్ అహ్మద్), నాగార్జున (తండ్రి: తిరుపతయ్య).ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఖలిముద్దీన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మున్నం విజయశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె 2వ రోజు జేఏసీ నిరసన కొనసాగింపు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్టీసీ సమ్మె రెండో రోజు కార్మికులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందడం లేదని హెచ్చరించారు.కార్మికుల డిమాండ్లు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2021--2025 సవరణలు అమలు చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా వచ్చే రూ. 3,000 కోట్లు వెంటనే చెల్లించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీ స్థలాలు ప్రైవేట్‌కు అప్పగించరాదని డిమాండ్ చేశారు. కండక్టర్లు, డ్రైవర్లపై కెఎమ్‌పిఎల్, ఇపిఆర్ పేరుతో వేధింపులు నిలిపివేయాలని, రిటైర్డ్ కార్మికుల బకాయిలు పూర్తిగా చెల్లించాలని పట్టుబట్టారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ మంజుల, కార్మికులు జ్యోతి, దివాకర్, నరేష్, ప్రవీణ్, మోహన్‌బాబు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలో మున్సిపల్ శానిటేషన్ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, ఈ సందర్భంగా చైర్ పర్సన్ హాజరు పట్టికను పరిశీలించిన తదుపరి క్షేత్రస్థాయిలో పర్యటించి కార్మికులు చేయుచున్న పనుల వివరములను అడిగి తెలుసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై.కొండలరావు, సానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో మృతుల కుటుంబాలకు సాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో గత కొద్ది కాలంగా చనిపోయిన మాదిగ కులస్తులకు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది. దాంట్లో భాగంగా గ్యార బిక్షపతి మరియు పల్లెపాటి పెద్దమ్మ కుటుంబాలకు ఒక్కరికి 5000 చొప్పున 10000 రూపాయలు ఆర్థిక సాయం చేసి ఇరు కుటుంబాలకు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అండగా ఉంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, కుల పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల బడిబాట ప్రచారం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని పీఎంశ్రీ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు. పాఠశాల విద్యా సంవత్సరం ప్రణాళికలు, విద్యాభివృద్ధి వ్యవస్థ, పాఠశాల మౌలిక వసతులు, పాఠశాలలో స్ఫూర్తిదాయక కార్యక్రమాలు, ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, ప్రత్యేక స్టడీ మెటీరియల్, విద్యా క్రీడ రంగాలలో విజయాలతోపాటు పీఎం శ్రీ పాఠశాల ప్రయోజనాలు, పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత, ప్రతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభా కనబరిచిన విద్యార్థుల ఫోటోలతో కూడిన ప్రచార బ్రోచర్ ను రూపొందించి, ప్రతిష్టాత్మకంగా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రచార బ్రోచర్ రూపొందించడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ సత్య ఫణీంద్ర దంపతులకు ప్రధానోపాధ్యాయులు రాజు తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మరింతమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు వీడి ప్రభుత్వ బడిలో చేరి సంవత్సరం విద్యార్థుల నమోదు శాతం పెరగనుంది.

# ప్లాట్లు కొనుగోలు చేసి రోడ్డున పడ్డ 600 మంది పేదలు

## సొంతింటి కల నెరవేరక ఆర్థికంగా మోసపోయిన అమాయకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన దాదాపు 600 మంది అమాయకులు ఆర్థికంగా మోసపోయి రోడ్డున పడ్డారు. వివరాల్లోకి వెళితే 19 జూన్ 2019 న, చల్లూరు గ్రామములో సర్వే నెం. 322 లో శ్రీ కనష్టక్షన్స్ డెవలప్పర్స్ & అదర్స్ పేరున డి.టి.సి.పి. హైదరాబాద్ నుండి టి.ఎల్.పి.నెం. 112/2019/హెచ్. పేరుమీద 70.240 ఎకరములు లేఔట్ అనుమతి తీసుకున్నారు. ఈ లేఔట్ లో మా భూమి శ్రీకర్ హోమ్స్ & డెవలప్పర్స్ డాక్యుమెంట్ నెం. 857/2016. స్థలం 15.00 ఎకరములు భూమి లేఔట్ ద్వార అనుమతి పొందగా, ఈ శ్రీకర్ హోమ్స్ లో కొల్లి శ్రీనివాస్ రావు అనే వ్యక్తి భాగస్థుడు కాగా డబ్ల్యు.పి. 28769/2025 తేది 19 సెప్టెంబర్ 19 వ, తేది 2025 ద్వార తెలంగాణ హైకోర్టును శ్రీనివాస్ ఆశ్రయించారు. హైకోర్టు తేది 24 సెప్టెంబర్ 2025 న హైదరాబాద్ డి.టి.సి.పి. మూడు వారములలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోమని ఉత్తర్వులు జారి చేసారు. డి.టి.సి.పి. అధికారులు ఇరు పార్టీలను పిలిచి దర్యాప్తు చేసి 24 జనవరి 2026 టి.ఎల్.పి. నెం. 112/2019/హెచ్ లేఔట్ రద్దు చేస్తు ఉత్తర్వులు జారీచేశారు . ఈ లేఔట్ లో 600 మంది కస్టమర్లు రిజిస్ట్రేషన్లు జరిగినవి. ఈ టి.ఎల్.పి. నెం. కు ఫైనల్ లేఔట్ రాదు. శ్రీ కనష్టక్షన్స్ డెవలప్పర్స్ & అదర్స్ కంపినీ మీద తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో డిటిసిపి లేఅవుట్ రద్దు కావడం ఇదే మొదటిసారి. దీంతో సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు అనేక ఇబ్బందులతో ప్లాటు కొనుగోలు చేసిన 600 మంది లబ్ధిదారులు లబోదిబోమంటూ రోడ్డున పడ్డారు.

# ఆర్టీసీలో ఏ ఒక్క కార్మికుని ప్రాణ నష్టం జరిగిన ప్రభుత్వం బాధ్యతే

## యాదగిరిగుట్ట బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ డిపో దగ్గర సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్నోసార్లు ఉద్యమాలు సమ్మె చేసినప్పటికీ ఇంకా కూడా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేయడం అనేది ఒక కలగానే మిగిలిపోయింది ప్రతి ఒక్క ప్రభుత్వం చేతిలో ఈ యొక్క ఆర్టీసీ వంచనకు గురవుతుంది తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక మూల స్థంభంలాగా ఉండి పోరాటం చేసినటువంటి ఈ ఆర్టీసీ దుస్థితికి కారణం గత పాలకులు ప్రస్తుతం పాలకులే ఆనాడు బస్సులు బంద్ చేసి జనజీవనం స్తంభింపజేసి తెలంగాణ ఉద్యమ తీవ్రతను ఢిల్లీ దాకా పోయిందంటే దానికి కారణం ఆర్టీసీ. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు అడిగినా కూడా గత ప్రభుత్వం వీరిని మోసం చేసింది ఇప్పుడున్న ప్రభుత్వం అంతకుమించి మోసం చేసి యూనియన్లను నిర్వీర్యం చేసి పోరాటం చేసే హక్కును కూడా ఈ యొక్క ప్రభుత్వం కాల రాస్తుంది. ధర్నా చేసే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు ధర్నా కూడా టెంటు లేకుండా ఎర్రటి ఎండల్లో కార్మికులు పోరాటం చేస్తున్నారు ఆ టెంట్ ను కూడా పోలీసు వారితో తీసేసి రాక్షసంగా వ్యవహరిస్తుంది ఏ ఒక్క కార్మికుని ప్రాణ నష్టం జరిగిన ఈ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోరికను డిమాండ్లను తీర్చి విలీనం చేయాలని డిమాండ్ చేయడం చేస్తున్నాం లేనిపక్షంలో వీరుతోపాటు బిజెపి కూడా పోరాటం చేస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ కార్యదర్శి మందోజు నరేష్, పట్టణ కార్యదర్శిలు ఆలేటి కర్మ, దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ సీనియర్ నాయకులు రంగసత్యం, బెలిజ అశోక్, తాళ్ల భాస్కర్ రెడ్డి, మిర్యాల కృష్ణ, లంకలపల్లి శ్రీనివాస్, బోడ సురేష్, శ్రీశైలం, సుదగాని శివ, నవీన్, వంశీ, విజయ్, వినోద్, నరేష్, సాయి, బొమ్మ నరేష్, శ్యామ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ కుటుంబ మహిళలకు తప్ప ఇతర మహిళలకు గౌరవం ఇవ్వని కాంగ్రెస్

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకులు బీజేపీ మీద విమర్శలు చేసే ముందు ఒకసారి తమ పార్టీ గతంలో మహిళాల పట్ల వ్యవహరించిన తీరును చూసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ నాయకుడు దిగ్విజయ సింగ్ మీనాక్షి నటరాజన్ ను ఉద్దేశించి టంచ్ మాల్ అని భారీ బహిరంగ సభలో అన్నపుడు కాంగ్రెస్ పార్టీ మహిళల ఆత్మగౌరవం ఎటుపోయింది. ఒక గాంధీ కుటుంబ మహిళలకు తప్ప ఇతర మహిళాలకు ఏపాటి గౌరవం ఉందో దేశ ప్రజలందరికి తెలుసునన్నారు. మహిళాలపై జరిగిన అత్యాచారాలు కాంగ్రెస్ హయంలో ఎన్నో జరిగాయి. వాటి చిట్టా కూడా మాదగ్గర ఉంది సిక్కుల ఉచకోత సమయంలో ఎంతమంది మహిళల మానాలు ప్రాణాలు మీ పార్టీ కార్యకర్తలే తీశారన్నారు. ఇంతకంటే ఘోరం మరోటి ఉండదు, మీ హయంలో (2004-2014 ) 18000 కేసుల నుండి 36000 లకు పైగా అత్యాచారా కేసులు జరిగాయన్నారు. ఇది మీ పాలనకు నిదర్శనం మహిళాల పట్ల బీజేపీ చిత్త శుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. అవకాశం ఉన్న ప్రతిసారి బీజేపీ మహిళాలకు అవకాశం ఇచ్చిందన్నారు. సుష్మ స్వరాజ్ కావచ్చు, రాజమాత సింధియా కావచ్చు ఆనంది బెన్ పటేల్ కావచ్చు, సుమిత మహాజన్ లను మొదలుకొని నేటి రాష్టపతి వరకు ఎందరో మహిళకు అవకాశం ఇచ్చిందన్నారు. ఇక మహిళా బిల్లు విషయంలో మీ పార్టీ మహిళా బిల్లు తెచ్చినపుడు రాజ్యసభ లో ముందుగా ప్రవేశ పెడితే ఎలాంటి షరతులు లేకుండా బీజేపీ మద్దతు తెలిపిందన్నారు. లోకసభ లో ప్రవేశ పెట్టండి మద్దతు ఇస్తాం అని స్పష్టంగా చెప్పిన కూడా మీ పార్టీ ప్రవేశ పెట్టలేదు ధానికి గల కారణలు కూడా చెప్పలేదు, అవకాశం ఉండి కూడా మీ పార్టీ బిల్లు ప్రవేశ పెట్టలేదని, ఇది మీకున్న చిత్త శుద్ధి, మీ పార్టీ నాయకుల మెప్పు కోసం మా పార్టీ మీద విమర్శలు చేయడం సరి కాదన్నారు. మీ పార్టీ నాయకులను నిలదీయండి, మీరు చేయకున్నా మహిళలు చేస్తారన్నారు. మీ పార్టీ మహిళా నాయకులు మీరా కుమార్, మాజీ రాష్ట్ర పతి ప్రతిభ పాటిల్ లు బీజేపీ ప్రవేశ పెట్టినా మహిళా బిల్లు పై కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరిని సరికాదు అన్నారు వారి బాటలో మీరు నడిచి మహిళాల పట్ల మీకున్న చిత్త శుద్ధిని నిరూపించుకొవాలన్నారు. మహిళా పట్ల మీకున్న సానుభూతిని ప్రదర్శించు కోవడానికి మాంచి అవకాశం మీరు మాతో కలిసి రండి అందరం కలిసి మహిళా బిల్లు ను పార్లమెంట్ లో వ్యతిరేకించే వారి ఇళ్ల ముందు ధర్నాలు చేద్దాం అన్నారు.

# పాముకుంట ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

## పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని భవిష్య త్ నిర్మాణానికి కీలకమైన పాత్ర వహిస్తుందని యాదాద్రి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. బుధవారం రాత్రి పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారి చందా రమేష్ అధ్యక్షతన జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న ప్రతి పాఠం జీవితానికి బలమైన పునాది వేస్తుందని అన్నారు. విద్యార్థులు కలలు కనాలని ఆ కలల సహకారానికి కష్టపడి చదివి సాధించాలని అన్నారు. ఇది ఒక రోజులో రాదని నిరుత్సాహపడకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చేలా ఎదగాలని,నైతిక విలువ లు కలిగిన ఉత్తమ పౌరులుగా రేపటి ప్రతిభావంతమైన భారతవానికి నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన అనేక దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. మొట్టమొదటి సారి గ్రామ పాఠశాలలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప అనుభూతి అని మాట్లాడిన గ్రామస్తులు పేర్కొన్నారు. వార్షికోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాధికారి చందా రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు ఉపాధ్యాయుల కృషి ని కొనియాడారు. విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగా నరేష్, మల్లగూడెం సర్పంచ్ జన్నెపల్లి బాలరాజు రెడ్డి, ఉప సర్పంచులు షరీఫ్, రెడ్డబోయిన కవితా రాజు, మండల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దాతలు, విద్యార్ధులు తల్లిదండ్రులు , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.